రాగం :　　　　　　తాళం :　　　　　　గానం :
రచన : వై. రామకృష్ణారావు　　　　　　సంగీతం : కె. రామాచారి

# 88. కట్టవోయి

ప || కట్టవోయి ద్వారానికి కొత్త తోరణం
పుడమి పుణ్యకాలమిదే ఉత్తరాయణం
మకర రాశిలో భానుడు అరుదెంచిన తరుణం
జగతిపైన ప్రసరించెను సంక్రాంతి కిరణం || కట్టవోయి ||

చ || 1 మంచు మేలి ముసుగుతో – బంతిపూల సొగసుతో
ముస్తాబై వచ్చిన ఆ ముద్దరాలు ఎవరమ్మా
సంక్రాంతి లక్ష్మి అది సంపదల సాక్షి అది || కట్టవోయి ||

చ || 2 పచ్చనైన పంటచేల – బంగరు వన్నెగ మార్చి
వరికంకుల సిరి మువ్వల – సరి నటనల సరళితో
పుత్తడి సింగారాలతో – పుడమికవతరించినది || కట్టవోయి ||

చ || 3 హేమంతం వీధులలో – హరిలొ రంగహరి కీర్తన
విజయకేతనాలు గాలి పడగల బహువిధనర్తన
రంగవల్లికల రథమున – ముంగిళ్ళలొ ఊరేగుచు || కట్టవోయి ||